హైదరాబాదు ఎడిషన్

HYDERABAD EDITION

ఉదయం *

హైదరాబాదు
సోమవారం
15-9-1975

THE ANDHRAPATRIKA
Regd. H/HD-232

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం: 62
సంచిక: 163
పుటలు: 4
వెల: 25 పైసలు



అధికోత్పత్తి సాధనకు శాఖల సమన్వయం

శాసనం చేయనున్నట్లు జలగం ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 14: రాష్ట్రంలో ఆయకట్టుభూముల అభివృద్ధి సంస్థ ఏర్పాటు లక్ష్యాలను పూర్తిగా సాధించడానికి, వివిధ శాఖలమధ్య సమన్వయాన్ని పెంపొందించి, వ్యవసాయ రంగంలో ఉత్పత్తి పెంచడానికి, త్వరలో ఒక శాసనం తీసుకురానున్నట్లు, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తెలియజేశారు.

నేటి ఉదయం ఇక్కడ గాంధిభవన్‌లో ఆంధ్రప్రదేశ్ సహాయ వ్యవసాయాధికారుల ద్వితీయ మహాసభను ముఖ్యమంత్రి ప్రారంభిస్తూ, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం ప్రకారం, వ్యవసాయోత్పత్తులను పెంచవలసిన ఆవశ్యకతను వివరించారు.

మహాసభకు వ్యవసాయ, రవాణాశాఖల మంత్రి శ్రీ జువ్వాది చొక్కారావు అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తమప్రసంగం కొనసాగిస్తూ, వ్యవసాయశాఖ పనిచేసేతీరులో మార్పు రావాలని అన్నారు. ఎరువులపంపిణీ, వ్యవసాయ విస్తరణ కార్యక్రమం, రైతులకు సంపాలు సమర్థంగా అందుబాటు చేసేందుకు, వ్యవసాయశాఖ ఇతోధికంగా కృషి చేయవలసి వుందని సలహా ఇచ్చారు.

వ్యవసాయరంగంలో అధికోత్పత్తి సాధనకు వ్యవసాయశాఖ, నీటిపారుదల, పంచాయతీ, సహకార, రెవిన్యూ, పబ్లిక్ వర్క్స్ శాఖల మధ్య సమన్వయం అవసరమని ఇది సాధించేందుకు, శాసనంతీసుకురానున్నట్లు శ్రీ వెంగళరావు పేర్కొన్నారు.

సహాయ వ్యవసాయాధికారుల కోర్కెలను గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించి ప్రభుత్వంపై ఆర్థికంగా అదనపు భారం పడనట్లయితే వీరిని గజిటెడ్ అధికారులుగా నియమించడానికి తమకు అభ్యంతరం లేదని అన్నారు. ఈ అధికారులు ప్రజాభిమానం చూరగొనడానికి కృషి చేయాలని శ్రీ వెంగళరావు అన్నారు.

మంత్రి శ్రీ చొక్కారావు మాట్లాడుతూ, సహాయ వ్యవసాయాధికారుల కోర్కెలను సానుభూతితో పరిశీలించగలమని అన్నారు.

వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ టి. యు. రాఘవేంద్రరావు, అడిషనల్ డైరెక్టర్ శ్రీ ఎం. ఎ. బేగ్, శాసన సభ్యులు శ్రీ వి. జగపతిరావు, శ్రీ సత్యనారాయణ ప్రసంగించారు.

సహాయ వ్యవసాయాధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ అడప అప్పారావు ముఖ్యమంత్రికి విజ్ఞాపనపత్రం సమర్పించారు.

63 మంది మిజో విద్యార్థులు మిజోరం గవర్నరు శ్రీ ఎస్. కె. చిబ్బర్‌ను శరణుకోరి, భారత రాజ్యాంగంపై పూర్తి విశ్వాసాన్ని ప్రకటించినప్పటి దృశ్యం. స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలిస్తున్న గవర్నరును కూడా ఫోటోలో చూడవచ్చు.

రు120 కోట్లతో జాతీయ విత్తనాల ప్రాజెక్టు: ప్రపంచబాంకు సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: ప్రపంచ బాంకు సహకారంతో 'జాతీయ విత్తనాల ప్రాజెక్టు' కొరకానని భారీ ఎత్తున ఏర్పాటు చెయ్యడానికి సదకం సిద్ధం చేసినట్లు జాతీయ విత్తనాల సంస్థ చైర్మన్ డా. డి. పి. సింగ్ వెల్లడించారు.

ఈ ప్రాజెక్టుకు మొత్తం రు. 120 కోట్లు ఖర్చవుతుంది. మన దేశంలో ఈ ప్రాజెక్టు స్థాపించడానికి, అందులో సగం ఖర్చు భరించడానికి ప్రపంచ బాంకు సమ్మతించింది. ఈ ప్రాజెక్టు విత్తనాలను ఉత్పత్తి చెయ్యడంలో అగ్రస్థానం వహించగలదనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు. విత్తనాలు ఉత్పత్తి చెయ్యడంలో ఇంత భారీ ప్రాజెక్టు అమెరికాలో తప్ప మరి ఏ ఇతర దేశంలోనూ లేదని ఆయన చెప్పారు.

ఈ ప్రాజెక్టు కార్యక్రమం ప్రకారం దేశంలో వివిధ విత్తనాల సంస్థలను అభివృద్ధి చేస్తారు. మంచి రకం విత్తనాలు ఉత్పత్తి చెయ్యడంలోను, వ్యవసాయ కార్యక్రమాన్ని ఒక నిర్ణీత పథకం ప్రకారం నడిపించడంలోను ఈ ప్రాజెక్టు తోడ్పడుతుంది.

అధిక పంట నిచ్చే విత్తనాలను తయారు చేయడం, పరిశోధనలు, ప్రయోగాలు చేసి మేలురకం విత్తనాలను ఉత్పత్తి చెయ్యడం విత్తనాలను మార్కెట్ చేయడంలో సహకరించడం, విత్తనాల సరఫరా విషయంలో సేవాకేంద్రంగా రూపొందించడం—ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. మేలురకం విత్తనాలను చౌకధరలకు లభించజెయ్యడానికి ఈ ప్రాజెక్టు ప్రయత్నిస్తుంది. విత్తనాలు ఉత్పత్తి చెయ్యడంలో ఇప్పుడున్న కాంట్రాక్టు పద్ధతికి స్వస్తి చెప్పి, ఉత్పత్తిదార్లను ఈ ప్రాజెక్టులో వాటాదార్లుగా చేర్చుకుంటారు.

భూమి అభివృద్ధికి, విత్తనాల ఉత్పత్తికీ, వాటిని నిలవ చెయ్యడానికి ఉత్పత్తిదార్లకు, సహకార సంఘాలకు ఈ ప్రాజెక్టుద్వారా రుణాలను కూడా అందిస్తారు.

విత్తనాలు ఉత్పత్తిచేసే 12 రాష్ట్రాలలో ఈ ప్రాజెక్టు శాఖలను ఏర్పాటుచేస్తుంది. ప్రస్తుతం—ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హర్యానా మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్‌లో ఈ సంస్థలను ఏర్పాటు చేస్తారు. త్వరలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలను కూడా ఈ ప్రాజెక్టులో చేరుస్తారు.

ఉత్పత్తి కార్యక్రమంక్రింద ప్రతిరాష్ట్రం లోను రెండు మూడు ప్రాంతాలను ఎంచుకుంటారు. ఈ ప్రాంతాలలో విత్తనాల ఉత్పత్తిని అభివృద్ధి చేస్తారు. ఇందుకు 80 నుంచి 80 ఎకరాల వరకు భూమిని కేటాయిస్తారు. 16 నుంచి 20 నేల హెక్టారులను పూర్తిగా విత్తనాల ఉత్పత్తి కోసం కేటాయిస్తారు.

ఆహార పదార్థాల కల్తీకి నిషిద్ధమైన రంగుల వాడకం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14: జంతువుల బీజములను నష్టపరచే ఒక నిషిద్ధమయిన రంగును ఆహారపదార్థాలలో కల్తీచేస్తున్నారని లక్నోలోని 'ఇండియన్ టాక్సికాలజికల్ పరిశోధనాకేంద్రం' తెలియజెస్తున్నది. దీనిని 'మెటానిల్ ఎల్లో' (ఒకవిధమయిన పసుపు) అని వ్యవహరిస్తూవుంటారు.

అర్థర్‌పసు 940 నమూనాలను ఈ కేంద్రం పరీక్షించగా వాటిలో అనుమతించబడని రంగులువున్నట్లు నిర్ధారయింది. మామూలుగా నాడకంచేసే పసుపులో, పొగాకులోకూడా ఇది కలుపబడుతున్నట్లు తేలింది. ఈ విధమయిన అనుమతించబడని రంగులు ఆరోగ్యానికి చాలా భంగకరమని ఈ కేంద్రం హెచ్చరించింది.

నిషిద్ధమైన రంగుల సంఖ్య 8. వాటిని విచక్షణా రహితంగా తినిపదార్థాలలో కల్తీచేస్తున్నారు. సుగంధ ద్రవ్యాలు, కాయధాన్యాలలో కూడా వాటిని కలిపి అమ్ముతున్నారు.

గ్రామీణ నీటిసరఫరా పథకాలు ఢిల్లీ చర్చలకు లక్ష్మణదాసు

హైదరాబాదు, సెప్టెంబరు 14: పంచాయతీరాజ్య మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు గ్రామీణ నీటిసరఫరా పథకాలను గురించి మాట్లాడటానికి యీ 15న ఢిల్లీ వెడుతున్నారు.

171 గ్రామాలకు ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో 120 గ్రామాలకు ఫ్లోరిన్ వ్యాధి నివారణలో మంచినీటి పథకాల ఏర్పాటుపై నార్వే సంస్థ చేస్తున్న సహాయాన్ని గురించి ఖరారు చేసుకోటానికి ఆయన ఢిల్లీ వెడుతున్నారు.

కంటనీరు కార్పించిన పదవీవ్యామోహం

బ్యూనస్‌అయర్స్, సెప్టెంబరు 14: అర్జెంటైనా అధ్యక్షురాలు వేరియా పెరాన్ సెనెట్ సభావతికి తాత్కాలికంగా అధికారం అప్పగిస్తూ వత్రాలమీద సంతకాలు చేసినప్పుడు ఒక్కసారి బావురుమంది. ఆమె మళ్లీ ఎన్నడూ అధికారానికి రాకపోవచ్చునని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

జనరల్ జువాన్‌పెరాన్ వితంతువు అయిన 44 ఏళ్ల వేరియా, సరైన బలహీనతనుంచి కోలుకోటానికిగాను విశ్రాంతి తీసుకోటానికి ఆమె అధికారం నుంచి తప్పుకుంటున్నారు.

రాజ్యాంగరీత్యా తనకు వారసుడైన సెనెటర్ ఇటాలో అర్జెంటినో లూడర్‌కు అధికార పత్రాలను అప్పగించవలసి వచ్చినప్పుడు ఆమె బావురుమని విలపించారు.

'నాకు ఏ జబ్బూలేదు. పూరికే కొద్దిరోజులపాటు విశ్రాంతి తీసుకోటానికి పోతున్నాను. నూతన జవసత్వాలతో పుంజుకొని తిరిగి వస్తాను' అని ఆమె అన్నారు.

ప్రభుత్వపంపిణీవ్యవస్థకు ఆహారసంస్థసప్లయిలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ అవసరాలు తీర్చడానికి ప్రభుత్వ ఆహారసంస్థ ప్రతినెలా సుమారు 1 కోటి టన్నుల ఆహార ధాన్యాలను తమ డిపోలనుంచి చౌకధర దుకాణాలకు సమకూర్చేస్తుందని ఈ సంస్థ పదేండ్ల కృషిని వివరిస్తూ వెలువడిన ఒక పత్రంలో తెలుపబడింది.

దాదాపు 45 కోట్ల ప్రజలకు పంపిణీ వ్యవస్థద్వారా సేవలు అందుతున్నవని పేర్కొనబడింది.

ఆహార ధాన్యాలతోపాటు ప్రతినెల లక్షటన్నుల చక్కెరకూడా 14 రాష్ట్రాలలో ఈ సంస్థ విడుదల చేస్తున్నది. ప్రస్తుత రాబి, ఖరీఫ్ పంటలకాలంలో గోధుమ సేకరణ ఆగస్టు చివరకు 38 లక్షల 30 వేల టన్నులవరకు అందుకున్నది. ఇంకా 17 లక్షల టన్నులు సేకరించవలసి వున్నది. మొత్తం ధాన్యాలు 3 లక్షల టన్నులసేకరకు జరిగింది.

ఈ ఏడాది రాబిపంట సేకరణ తక్కువగానే జరిగినప్పటికీ మార్కెట్‌లో వచ్చిన సరుకు నిరుటి కంటె 10 లక్షల టన్నులు అధికమే. ఉత్పత్తి తగ్గడల, ఎరువుల ధర పెరుగుదల, నీటిపారుదల సౌకర్యాల కొరత, విద్యుత్‌కోత మూలంగా గోధుమ సేకరణ తగ్గింది.

బియ్యం సేకరణ ఇప్పటివరకు 36 లక్షల టన్నుల మేరకు జరిగింది. నిరుడు ఇదే కాలంలో పోలిస్తే ఇది తక్కువే. అంతేకాకుండా కోతల సమయంలో ఆశించినదానికంటె ఎక్కువగానే సేకరణ జరిపింది. ఇప్పటి నిర్బంధాలకు లోబడిగూడా చాలా రాష్ట్రాలలో సేకరణ లక్ష్యం సాధించడం లేదా అధిగమించడం గమనార్హమని ఈ సంస్థ వివరించింది.

1974—75 లో ఈ సంస్థ దిగుమతి అయిన 53 లక్షల టన్నుల గోధుమ, 26 లక్షల టన్నుల ఎరువులు పంపిణీచేయించింది.

గార్షియా వాసుల కన్నీటిగాథ

పోర్ట్‌లూయీ (మారిషస్), సెప్టెంబర్ 14: బ్రిటన్, అమెరికాలు సైనిక సదుపాయాల విస్తరణకు సంకల్పించిన హిందూమహాసముద్రంలోని డీగోగార్షియా ద్వీపవాసులు వెయ్యిమంది పైచిలుకు, ఉండ్లూ, వాకిళ్లు పోటు కొనిమారిషస్‌లో యిప్పుడు దుర్భర దారిద్ర్యంతో నానా అగవాట్లు పడుతున్నారు.

వారికి ఇళ్లుపోయాయి. ఇన్నాళ్లూ ఆలవాటుపడిన ఆహారకరమైన డీగోగార్షియా వాతావరణం యిక లేదు. ఆ కొబ్బరితోటలు లేవు. వెనుకటి సాంఘిక సౌకర్యాలు లేవు గార్షియాకు దక్షిణంగా సుమారు వెయ్యి కిలోమీటర్ల దూరంలో వున్న మారిషస్‌లో పనిదొరకటం కష్టం. ప్రవాసతి తక్కువ. ఇక్కడ జీవితవిధానమేవేరు.

డీగోగార్షియా జనావాసంలేని ద్వీపమని బ్రిటన్, అమెరికాల ప్రజలు యిన్నాళ్లు భావిస్తూవచ్చారు. ద్వీపవాసులను ఎరిగి వున్నవారుగూడా, వారి పునరావాసానికి తగినంత పరిహారం ముట్టజెప్పబడి వుంటుందని అనుకున్నారు.

నిజానికి బ్రిటన్, మారిషస్‌కు 421 కుటుంబాలకు—సుమారు 1200 మంది జనం తీసుకోటానికి 650 నేల పొలం వెల్లించింది. ఇదిగాక గార్షియా ద్వీపానికి అప్పగింత హక్కులకింద యింకొక 35 లక్షల పౌండ్లుగూడా యిచ్చింది.

కొంతమందిగార్షియా వాసులు, రేవుకార్మికుల ప్లాట్లలో కొంతవరకు సదుపాయం దొరికి ద్రవ్యంతో నానా అగవాట్లు పడుతున్నారు. చాలామంది దుర్గంధ భూయిష్ఠమైన లాయిరేవు ఆరుబయలులోని కళ్మలప్రాంతాలలో నివసిస్తున్నారు. ఇటీవల తుపాన తరువాత అక్కడి పరిస్థితులు మరీ అధ్వాన్నంగా తయారైనాయి. తిరిగి స్వదేశానికి పోవాలని వుందని చాలామంది గార్షియావాసులు చెపుతున్నారు. తమకు చాలినంత తిండి దొరకటంలేదనీ, కొన్నిసమయాల్లో పిల్లలు నస్సలుండటమే వున్నదనీ కొందరు ఫిర్యాదు చేస్తున్నారు.

'వాళ్లు మాకు డబ్బు, సరుకులు యిస్తామని వాగ్దానం చేశారు' అని ఒక స్త్రీ చెప్పింది. "మాకు ఒక ఇల్లు, కొంతభూమి యిస్తే మేము గొడ్డు చెమటకుంటాము. మా కది చాలు" అని పొరుగింటావిడ అన్నది.

బంగారం పట్టివేత

విశాఖపట్నం, సెప్టెంబరు 14: సెంట్రల్ ఎక్సైజ్ సిబ్బంది నిన్న ఒక వర్తక వ్యాపారి యింటిమీద దాడిచేసి 10 కిలోల బంగారము, 159 గ్రాముల బంగారు అభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సిద్ధి వ్యాపారి ఒక చిత్రకారుడు.

రాష్ట్రపతికి వీడ్కోలు

హైదరాబాద్, సెప్టెంబరు 14: రాష్ట్రపతి శ్రీ ఫఖ్రుద్దీన్ అలీ అహ్మద్ సపరివారంగా ఇవాళ విమానంలో ఢిల్లీ వెళ్లినప్పుడు హైదరాబాద్ విమానాశ్రయములో వారికి ఘనమైన వీడ్కోలు ఇవ్వబడినది. గవర్నరు శ్రీ ఎస్. ఓబులరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య మంత్రులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు, శాసన మండలి అధ్యక్షులు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య, న్యాయమూర్తులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, అధికారులు, అనధికారులు వీడ్కోలు ఇచ్చినవారిలో ఉన్నారు. రాష్ట్రపతి సతీసమేతంగా విమానాశ్రయానికి రావడంతోనే గవర్నరు ముఖ్యమంత్రి ఎదురేగి వారికి స్వాగతమిచ్చారు. ముఖ్యమంత్రి తమ సహచరులను, ఇతర ప్రముఖులను రాష్ట్రపతికి పరిచయము చేశారు. రాష్ట్రపతి సైనికాభివందనం స్వీకరించారు.

మద్రాస్‌పై ఆంధ్రులు సమస్త హక్కులు వదులుకున్నట్లేనా!

మదరాసు, సెప్టెంబరు 14: భాషాభేదం పాటించకుండా తమిళనాడు ప్రజలకు సేవ చేయవలసిందిగా, దేశీయాంగమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మదరాస నగరంలో నివసిస్తున్న ఆంధ్రులకు సలహా యిచ్చారు.

అల్పసంఖ్యాకభాషలవారు స్వయంగా తమకు తామే ఒక కట్టుబాటు ప్రకారం నడుచుకోవాలనీ, తాము నివసిస్తున్న చోట తమ అవసరం వున్నదనే భావం వారిలో కలిగేటట్లు వారిని చూడాలనీ స్థానిక ఆంధ్ర న్యాసాలస్తులచే నెలకొల్పబడిన ఒక ప్రైవేటు ధర్మసంస్థకు పారితోషికం చేయటానికి ఏర్పాటు చేయబడిన సమావేశంలో ప్రసంగిస్తూ దేశీయాంగమంత్రి సలహా యిచ్చారు.

ఈ ధర్మసంస్థ రాష్ట్ర ప్రజలకు సేవ చేయడానికి సంకల్పిస్తున్నందుకు ఆయన హర్షం ప్రకటించారు. తమిళనాడు భాష మాట్లాడేవారికి ఏవిధంగా అదేవిధంగా తెలుగుభాష మాట్లాడేవారికి అవసరమని అన్నారు. అట్లాగే ఆంధ్రప్రదేశ్‌గూడా తెలుగువారికి చెందుతుందన్నారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి చేసిన ఒక వ్యాఖ్యను ఉదహరించి, మదరాసునగరం తమిళులకే చెందుతుందనీ నగరంపైగల సర్వహక్కులూ ఆంధ్రులు వదులుకున్నారనే అభిప్రాయం ధృవపడేలా చూడటం బహుశ ఆయన అభిమతమై వుంటుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

'మా హక్కులను మేము వదులుకున్నామో లేదో నాకు తెలియదు — మదరాస్‌నగరంలో సగభాగం ఆంధ్రులు కట్టిందే!' అని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఆరంభంలో సమాచారమంత్రి శ్రీ కరుణానిధి మాట్లాడుతూ, మదరాసులో ఆంధ్రులు ఉనికి సంతోషకరమైన విషయమనీ, యితరులపై పెత్తనం చేస్తున్నారనే అభిప్రాయానికి రావటం పొరపాటుకాదు అంధ్రులు తమ కార్యకలాపాలను విస్తరిస్తున్నారనీ తెలియజేశారు.

ఒక అస్సలు సిద్ధాంతానికి, విద్యావిషయక సాంస్కృతిక కార్యకలాపాలను గురించి వివరించేటానికి యీ ధర్మ సంస్థ రు 50 లక్షలనిధి సేకరణకు సంకల్పించింది.

ఆర్థిక కార్యక్రమం అమలుకు గ్రామ ప్రాంతాల్లో సంచార కోర్టులు

బొంబాయి, సెప్టెంబరు 14: గ్రామ ప్రాంతాలలో 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అవరణలో పెట్టేందుకు చేసిన శాసనాలను అమలు జరుపడానికి సంచార న్యాయస్థానాలు ఏర్పాటు చేయడం అవసరమని సూచిస్తూ మహారాష్ట్ర న్యాయవాదుల సమావేశం తీర్మానించింది. పేదలకు న్యాయ సహాయం చేసేందుకుగాను జాతీయ సంఘానికి సంబంధించిన ఒక తాత్కాలిక సంఘాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది.

రాజకీయ పరంగా ప్రజాస్వామ్యానికి ఆర్థిక సాంఘిక దృక్పథాన్ని కల్పించేందుకు ఆదేశ సూత్రాలను న్యాయస్థానాల పరిశీలనాధికారము నుండి తప్పించేందుకు ఆర్థిక కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు జరిపేందుకు రాజ్యాంగమును సవరించాలని సమావేశం సూచించింది.

అర్హులైన వారందరికీ ఉచితంగా న్యాయ సహాయాన్ని అందజేయడానికిగాను స్వతంత్ర ప్రతిపత్తిగల ఒక "లీగల్ సర్వీస్ సొసైటీ"ని ఏర్పాటు చేయాలని కోరుతూ సమావేశం మరో తీర్మానం చేసింది.

FREE Boarding & Lodging
జి. డి. నాయుడు
ఇండస్ట్రియల్ ట్రైనింగ్ స్కూలు
కావలి నెల్లూరు జిల్లా
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాంథికి విద్యాశాఖచే గుర్తింపబడిన ఇండస్ట్రియల్ స్కూలు లీవింగ్ సర్టిఫికేటు కోర్సులో 1975—76 సంవత్సరముల ప్రవేశములు
నోటిఫికేషన్
1. మోటారు మెకానిజం .... 1 సంవత్సరము
2. వెల్డింగు ఎలెక్ట్రికల్ మరియు గ్యాస్ ..... 1 సంవత్సరము
విద్యార్థులు :— 7 వ తరగతి
వయస్సు 13 సం. నుండి 18 సం. లు. అధిక వయస్సుగలవారి విషయమై డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదువారి ఉత్తర్వులకు లోబడి ప్రత్యేక పరిస్థితులలో ప్రవేశము లీయబడును. శిక్షణ పూర్తిచేసి ఇండస్ట్రియల్ స్కూలు లీవింగ్ సర్టిఫికేటు ఎగ్జామినేషన్ నందు ఉత్తీర్ణులైనవారికి ఆంధ్రప్రదేశ్ ఆర్. టి. సి. లోను, గవర్నమెంట్ వర్క్షాపులోను, ప్రభుత్వ గవర్నమెంటు సంస్థలలోను మెకానిక్కుగా రిక్రూట్‌మెంటుకు అర్హులు కలవు. శిక్షణ పొందేవారిలో 10 శాతం విద్యార్థులకు ఉపకార వేతనాలు నెలకు రు. 15 లు ఇవ్వబడును. అప్రెంటిస్ మరియు ప్రాస్పెక్టస్ కావలసినవారు పై అడ్రసుకు రు. 3 లు ఎం. ఒ. చేసి పంపవచ్చును. దరఖాస్తులు 30—9—75 తేదీకి మించకుండ చేరకోరడమైనది. ఎన్. కృష్ణమూర్తి, కరస్పాండెంటు.

నిర్యాణము

పూజ్యులు, ప్రముఖ డాక్టరు
శ్రీ కోడే వెంకట్రావు. M. B. B. S.
ది. 6—9—75 తెల్లవారు తుమానున గం. 3—20 ని.లకు స్వర్గస్థులైనారని తెలియచేయుటకు చింతిస్తున్నాము.
పెద్దకార్యము: ది. 18—9—75 గురువారం, రాజేపల్లిగూడెంలోని మా స్వగృహమునందు జరుపబడును గాన తెలియజేయుడమైనది.
ఇట్లు,
డా: కొడె వెంకట్రావు, M.B.B.S. భార్య: శ్రీమతి కోడెసత్యవతి,
జననం: 22.6.1921. కుమార్లు: శ్రీకోడె బాబూరావులనే మాధవరావు
మరణం: 6—9—1975. కుమార్తె: శ్రీమతిమానేపల్లి విజయలక్ష్మి
అల్లుడు: డా. శ్రీమానేపల్లి వెంకటరమణారావు M.B.B.S.

నిర్యాణము

శ్రీ పెద్దిరెడ్డి సత్యనారాయణరావు గారు M.A.,Ll.B, కైకరం పి. గో. జిల్లా. ది.7-9-75న స్వర్గస్థులైరి. ది.21-9-75 న పెద్ద కర్మ స్వగృహములో జరుపబడును.
వారి ఆత్మకు శాంతి కోరుతూ!
పెద్దిరెడ్డి దానయ్య నాయుడు, బి. ఎ. బి.ఇ., పిఠాపురేశ్వరరావు, రామారావు, నాగభూషణం నాయుడు, మురళీకృష్ణ (కుమారులు), పిఠాపురలక్ష్మి (భార్య), లక్ష్మీనారాయణమ్మ (తల్లి) శ్రీమంతల నాగమణి, శారదాదేవి, సాయివాయునుత (కోడళ్లు) యెగిసి రమాకాత్యాయిని, కుమ్మరిశెట్టి లక్ష్మీనాగేశ్వరి, పెద్దిరెడ్డి సుబ్బలక్ష్మి, కుసుమ కుమారి (కుమార్తెలు)
Y. B. K. శేషగిరిరావు M.Com., Ll.B., C.A., I.I.B. మేనేజర్, పంజాబ్ నేషనల్ బ్యాంకు, హైదరాబాద్. (అల్లుడు)
K. సూర్యనారాయణమూర్తి, B.A., (Hons) D.S.P., (C.B.C.I.D.) హైదరాబాద్. (అల్లుడు)
పి. ఎ. జి. కె. ప్రసాదరావు, పి. ఎ. యస్. వి. ప్రసాదరావు (సోదరులు)
దుగ్గిన వెంకట సుబ్బలక్ష్మి (సోదరి) మరియు మనుమలు, మనుమరాండ్రు.

నేడే ప్రారంభం! నేడే ప్రారంభం!!
లియో ఫైనాన్స్ & చిట్ ఫండ్స్ ప్రైవేటు లిమిటెడ్ (మద్రాసు)
వారు తమ
భీమవరం బ్రాంచిని
2-3-342 పి.పి. రోడ్డునందు
14-9-75 ఆదివారం సా॥ 5-30 లకు
ప్రారంభించనున్నారని తెలుపుటకు సంతసించుచున్నాము.
అధ్యక్షులు: శ్రీ తలుపర్తి నరసింహారావుగారు
(అధ్యక్షులు, చాంబర్ ఆఫ్ కామర్స్, భీమవరం)
ప్రారంభకులు: శ్రీ గోకరాజు రంగరాజుగారు
(అధ్యక్షులు: D.N.R. కాలేజి కమిటీ, భీమవరం)
ప్రధాన అతిథి డాక్టరు B. జీవరత్నం M. L. C. P&S
చిట్‌ఫండ్ రంగంలో ప్రఖ్యాతి చెందిన మా "లియో" సేవలను భీమవరం పట్టణ ప్రజానీకం వినియోగించుకొనవలసిందిగా కోరుచున్నాము.
మీర్ రజా అలీ.
(మేనేజింగ్ డైరెక్టరు)



సురక్షిత మంచినీటి సరఫరా పథకము

పంచాయతీ రాజ్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయం, విశాఖపట్నం

టెండరు నోటీసు

No 10/75 – Date: 5–9–75

ఈ దిగువ సుదవారించిన పనులకు సురక్షిత మంచినీటి సరఫరా పథకముల (పంచాయితీ రాజ్) ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిచే జిల్లాపరిషత్ రిజిష్టర్డు కంట్రాక్టర్లనుండి సీలు చేయబడిన టెండరు డి. 29—9—75 న సాయంకాలము 3—00 గంటవరకూ తీసుకొనబడును. టెండర్లు అదేరోజు సాయంకాలము 3—30 గంటలకు తెరువబడును.

టెండరు ఫారములు, షెడ్యూలు సుదవారించిన ఆఫీసు నుండి 26—9—75 మొదలు 29—9—75 వరకూ ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును. పని యొక్క వివరములు నం:టూక్కు, పద్ధతి, దరావత్తు సొమ్ము, టెండరు ఫారముల ఖరీదు మొదలగు వివరములు దిగువపేర్కొనబడినవి.

టెండరు షెడ్యూలు ఖరీదునకు పని ఎడుటలెనుపబడిన మొత్తమునకు ఆ పనియొక్క జిల్లా పరిషత్తు జనరల్ ఫండ్సుకు, సేల్సుటాక్సు నిమిత్తం 0.40 జనరల్ సేల్సుటాక్సు—ఏ. పి. ఎకౌంటునకు కట్టిన విడివిడి చలానులు దరఖాస్తునకు జతపర్చ లేను. సదరు టెండరు దరఖాస్తులు పైన సుదవారించిన ఆఫీసునకు 25—9—75 లోపుగా చేరవలెను.

దరావతు సొమ్ము కట్టిన చలాన టెండరుకు జతపర్చవలెను. కారణము తెలుపకనే ఒక టెండరుగాని, లేదా అన్ని టెండర్లుగాని రద్దుపరచుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర వారికి అధికారము గలదు మిగిలిన వివరములు ఆఫీసు వేళలయందు పైన తెలుపబడిన ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును.

వరుస నెంబరు	పని పేరు	టెండరు షెడ్యూలు ఖరీదు	అమ్మ కపు పన్ను	ధరావతు సొమ్ము	పూర్తి చేయు కాలము	కాంట్రాక్టు స్వభావము
1	2	3	4	5	6	7
		రు.	రు.పై.	రు.		
1.	తూర్పుగోదావరి జిల్లాలోని కాట్రావులపల్లిలో రక్షిత మంచినీటి పథకమునకు 30,000 గాలన్ల కెపాసిటీగల ఒ హెచ్. ఎస్. ఆర్. నిర్మాణం	15.00	0.60	1750	6 నెలలు	ఎల్.ఎస్
2.	తూర్పుగోదావరి జిల్లాలోని కాట్రావులపల్లిలో రక్షిత మంచినీటి సరఫరా పథకమునకు 3ఎం × 4ఎంల పైజులో పంపు హౌస్ నిర్మాణం.	10.00	0.40	150	3 నెలలు	ఎల్.ఎస్
3.	తూర్పుగోదావరి జిలాలోని కాట్రావులపల్లి లో రక్షిత మంచినీటి పథకము కొరకు 200 ఎం.ఎం. వ్యాసము గల ఎ. సి. క్లాస్ 2 పైపులతో పంపింగ్ మెయిన్‌ను కల్పించుట.	15.00	0.60	1750	6 నెలలు	ఎల్.ఎస్
4.	తూర్పుగోదావరి జిల్లాలోని కాట్రావులపల్లిలో రక్షిత మంచినీటి సరఫరా పథకము కొరకు ఎ. సి. పైపులతో డిస్ట్రిబ్యూషన్ సిస్టమును కలుగజేయుట.	15.00	0.60	1500	6 నెలలు	ఎల్.ఎస్
5.	శ్రీకాకుళం జిల్లాలోని అక్కుపల్లి, బైపల్లి, బాతుపురం, మరియు పెద్దవంకలలో రక్షిత మంచినీటి సరఫరా పథకము కొరకై పంపు హౌస్ నిర్మాణము చేయుట.	10.00	0.40	125	3 నెలలు	ఎల్.ఎస్
6.	శ్రీకాకుళం జిల్లాలోని అక్కుపల్లి, బైపల్లి, బాతుపురం మరియు పెద్దవంకలలో రక్షిత మంచినీటి సరఫరా పథకం కొరకై 15000 గాలన్ల కెపాసిటీ గల ఒ. హెచ్. ఎస్. ఆర్. నిర్మాణం.	15.00	0.60	1125	6 నెలలు	ఎల్.ఎస్
7.	శ్రీకాకుళం జిల్లాలోని అక్కుపల్లి, బైపల్లి, బాతుపురం మరియు పెద్దవంకలలో రక్షిత మంచినీటి సరఫరా పథకం కొరకై ఎ. సి. పైపులతో డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ఏర్పాటు చేయుట.	15.00	0.60	1500	6 నెలలు	ఎల్.ఎస్
8.	అక్కుపల్లి, బైపల్లి, బాతుపురం మరియు పెద్దవంకలలో రక్షిత మంచినీటి సరఫరా పథకం కొరకు "సి. ఐ. పైపులతో పంపింగ్ మెయిన్ ఏర్పాటు చేయుట.	10.00	0.40	250	4 నెలలు	ఎల్.ఎస్
9.	తూర్పుగోదావరి జిల్లాలోని అడ్డతీగెలలో రక్షిత మంచినీటి సరఫరా పథకమునకు 3 ఎం 4 ఎం. పైజులో పంపుహౌస్‌నిర్మించుట.	10.00	0.40	275	4 నెలలు	ఎల్.ఎస్
10.	తూర్పుగోదావరి జిల్లాలోని అడ్డతీగెలలో రక్షిత మంచినీటి సరఫరా పథకములకు 10000 గాలన్ల కెపాసిటీ గల ఆర్. సి. సి. ఒ. హెచ్. ఎస్. ఆర్. నిర్మాణం.	10.00	0.40	875	6 నెలలు	ఎల్.ఎస్
11.	తూర్పుగోదావరి జిల్లాలోని అడ్డతీగెలలో రక్షిత మంచినీటి సరఫరా పథకంనకు 100 ఎం.ఎం. వ్యాసముగల ఎ. సి. క్లాస్ 2 పైపులతో పంపింగ్ మెయిన్ ఏర్పాటు చేయుట.	10.00	0.40	250	4 నెలలు	ఎల్.ఎస్
12.	తూర్పుగోదావరి జిల్లాలోని అడ్డతీగెలలో రక్షిత మంచినీటి సరఫరా పథకము కొరకు ఎ. సి. క్లాస్ 2 పైపులతో డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ యొక్క లేఅవుట్.	10.00	0.40	1000	6 నెలలు	ఎల్.ఎస్
13.	తూర్పుగోదావరి జిల్లాలోని రంపచోడవరంలో రక్షిత మంచినీటి సరఫరా పథకము కొరకు 3.66 మీటర్ల వ్యాసములో ఇన్‌ఫిల్ట్రేషన్ బావిని నిర్మించుట.	10.00	0.40	875	6 నెలలు	ఎల్.ఎస్
14.	రంపచోడవరంలో రక్షిత మంచినీటి సరఫరా పథకము కొరకు సంప్—కమ్:- పంపహౌస్‌నిర్మాణం	10.00	0.40	1125	6 నెలలు	ఎల్.ఎస్
15.	రంపచోడవరంలో రక్షిత మంచినీటి సరఫరా పథకము కొరకు 100 ఎం. ఎం. వ్యాసము గల ఎ. సి. క్లాస్ 2 పైపులతో పంపింగ్ మెయిన్‌ను ఏర్పాటు చేయుట.	10.00	0.40	400	4 నెలలు	ఎల్.ఎస్
16.	తూర్పుగోదావరి జిల్లాలోని రంపచోడవరంలో రక్షిత మంచినీటి సరఫరా పథకము కొరకు ఎ. సి. క్లాస్ 2 పైపులతో డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌యొక్క లేఅవుట్.	10.00	0.40	1500	6 నెలలు	ఎల్.ఎస్
17.	తూర్పుగోదావరి జిల్లాలోని రంపచోడవరంలో రక్షిత మంచినీటి సరఫరా పథకము కొరకు 7500 గాలన్ల కెపాసిటీలో ఆర్. సి. సి. ఒ. హెచ్. ఎస్. ఆర్. ను నిర్మించుట	10.00	0.40	575	6 నెలలు	ఎల్.ఎస్
18.	తూర్పుగోదావరి జిల్లాలోని జైరవపాలెంలో రక్షిత మంచినీటి సరఫరా పథకము కొరకు 7500 గాలన్ల కెపాసిటీలో ఆర్. సి. సి. ఒ. హెచ్. ఎస్. ఆర్. ను నిర్మించుట.	10.00	0.40	625	6 నెలలు	ఎల్.ఎస్
19.	తూర్పుగోదావరి జిల్లాలోని జైరవపాలెంలో రక్షిత మంచినీటి సరఫరా పథకము కొరకు డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ యొక్క లేఅవుట్.	15.00	0.60	675	6 నెలలు	ఎల్.ఎస్
20.	తూర్పుగోదావరి జిల్లాలోని పండిపల్లంలో రక్షిత మంచినీటి సరఫరా పథకము కొరకు డిటో—డిటో	15.00	0.60	1025	6 నెలలు	ఎల్.ఎస్
21.	తూర్పుగోదావరి జిల్లాలోని ఆర్యవటంలో రక్షిత మంచినీటి సరఫరా పథకము కొరకు డిటో—డిటో	15.00	0.60	700	6 నెలలు	ఎల్.ఎస్
22.	తూర్పుగోదావరి జిల్లాలోని వేళంగిలో డిటో—డిటో	15.00	0.60	795	6 నెలలు	ఎల్.ఎస్
23.	విశాఖపట్టణం జిల్లాలోని ఎల మంచిలిలో ప్రస్తుతం గల జి.ఎల్. ఎస్. ఆర్.నకు పైకప్పును నిర్మించుట మరియు మరమ్మత్తులు.	10.00	0.40	250	3 నెలలు	ఎల్.ఎస్
24.	విశాఖపట్టణం జిల్లాలోని ఎల మంచిలి వద్ద కొత్తపాలెంలో రక్షిత మంచినీటి సరఫరా పథకం కొరకు 5000 గాలన్ల కెపాసిటీ గల ఆర్. సి. సి., ఒ. హెచ్. ఎస్. ఆర్. ను నిర్మించుట.	10.00	0.40	425	6 నెలలు	ఎల్.ఎస్
25.	పాయకారావుపేటలో రక్షిత మంచినీటి సరఫరా పథకము కొరకు ఇన్ఫిల్ట్రేషన్ బావి నుండి కలెక్షను బావి వరకు 8" వ్యాసము గల సి.ఐ.పైపు పైఫన్ వేయుట	15.00	0.60	1075	6 నెలలు	ఎల్.ఎస్
26.	పశ్చిమగోదావరి జిల్లాలోని ఆచంటలో రక్షిత మంచినీటి సరఫరా పథకము కొరకు 30000 గాలన్ల కెపాసిటీ గల ఆర్. సి. సి. ఒ. హెచ్. ఎస్. ఆర్‌ను వేయుట.	15.00	0.60	1625	6 నెలలు	ఎల్.ఎస్
27.	పశ్చిమగోదావరి జిల్లాలోని అలంపురంలో రక్షిత మంచినీటి సరఫరా పథకము కొరకు డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ యొక్క లేఅవుట్.	15.00	0.60	1000	6 నెలలు	ఎల్.ఎస్
28.	శ్రీకాకుళం జిల్లాలోని ఆముదాల వలసలో రక్షిత మంచినీటి సరఫరా పథకము కొరకు ఇన్ఫిల్ట్రేషన్ బావి నుండి కలెక్టింగ్ బావి వరకు పైపుపైప్ కనెక్షన్‌ను వేయుట	15.00	0.60	1000	6 నెలలు	ఎల్.ఎస్

(సం) సి. పి. పి. వెంకటరావు,

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎ/సి.

రక్షిత మంచినీటి సరఫరా పథకము, విశాఖపట్టణం.

ఉస్మానియా

ఎం.ఏ., ఎం.ఓ.ఎల్, ఫైనల్, ఎం. ఒ. ఎల్ ఎం. ఎ. ప్రీవియస్ ఫలితాలు

హైదరాబాదు, సెప్టెంబరు 13: ఉస్మానియా విశ్వ విద్యాలయంవారు 1975 మేలో జరిపిన ఎం. ఏ. (ఫైనల్) హిస్టరీ, ఉరుదూ, ఎం. ఏ. (ఫైనల్) లింగ్విస్టిక్సు ఎం. ఒ. ఎల్ (ఫైనల్) ఉరుదూ, జూన్—జూలైలలో జరిగిన ఎం. ఏ. (ప్రీవియస్) లింగ్విస్టిక్సు పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల రిజిష్ట్రేషన్ నంబర్ల తాత్కాలిక జాబితా ఈ క్రింద ప్రచురిస్తున్నాం.

ఎం. ఏ (ఫైనల్) హిస్టరీ

ప్రథమశ్రేణి:—979 1012.

ద్వితీయశ్రేణి:—964 65 66 67 68 70ఎ 71 72 73 75 78 80 81 82 84 86 89 92 94 97 98 99 1000 03 06 07 08 15 16 19 21 31 33 36 40 47 55 56 57 66 67 82 89 93 99 1104 08 13 1460 61 68.

తృతీయశ్రేణి:—963 69 1011 23 25 27 28 29 32 35 38 42 43 44 49 50 51 52 54 58 62 63 64 65 70 71 72 77 80 83 85 87 88 92 95 96 1101 02 05 09 11 12 20.

1039 45 46 48 53 65 69 79 81 90 98 1102 07 13 14 15 17 19 20 21 23 24 1460 2572 నంబర్ల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

974 76 77 83 85 87 91 95 96 1001 04 09 13 20 నంబర్ల అభ్యర్థుల ఫలితాలు కాలేజి, లైబ్రరీ ఫీజులు చెల్లించని కారణాన నిలిపి ఉంచారు.

ఎం. ఎ. (ఫైనల్) ఉరుదు

ప్రథమ శ్రేణి:—1950 మాత్రం.

ద్వితీయ శ్రేణి:—1949 53 54 56 60 62 63 66 69 73 78 81 82 83 84 85 95 97 98 2003 06 07 09 10 11 12 15 18 22 23 29 32 35 36 42 58 60 63 64 65 66 70 71 72 75 77 79 84 85 87.

తృతీయ శ్రేణి:—1958 71 87 90 94 96 2000 14 16 19 20 26 27 28 33 34 39 41 43 46 48 50 55 57 61 62 68 73 74 76 78 80 81 82 83.

"కల్చరల్ బాక్‌గ్రౌండ్" సబ్జక్టు డిస్టింక్షన్ అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తాం.

1976 1957 నంబర్ల అభ్యర్థుల ఫలితాలు కాలేజి, లైబ్రరీ ఫీజు చెల్లించని కారణాన నిలిపివుంచారు.

ఎం.ఓ.ఎల్ (ఫైనల్) ఉరుదు

ప్రథమ శ్రేణి—2559 మాత్రం.

ద్వితీయశ్రేణి—2538 40 42 43 49 51 62 64.

తృతీయశ్రేణి:—2539 41 44 48 50 52 53 54 56 60 63 63ఎ 65 66 67.

ఎం. ఏ. (ప్రీవియస్) లింగ్విస్టిక్సు

సాయంకాలపు:—1816 17 18 19 20 22 23 24 26 27 28 29 30 32 33 35 36 40 42 43.

ఎం. ఏ. (ఫైనల్) లింగ్విస్టిక్సు సప్లిమెంటరీలిస్టు

ప్రథమ శ్రేణి:—2168

ద్వితీయశ్రేణి—2170 76 79

తృతీయ శ్రేణి—2169 78.

హైకోర్టు ఆఫ్ జుడికేచర్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

ఎ. ఎస్. నెం: 554 ఆఫ్ 1972.

శ్రీమతి నివర్తి లక్ష్మీనారాయణమ్మ అప్పెలెంటు

ఎదిరి: సి. చంద్రాయుడు మరియు ఇతరులు | రెస్పాండెంట్లు

ప్రతివాది నెం: 22: ఈడిగ అంజయ్య అనే నూరెన్న, ఈడిగ పెద్దరంగయ్య కుమారుడు, పెరవలి, సత్తికొండ తా., కర్నూలు జి.

ప్రతివాది నెం: 23: తిరిగోపుల రామన్న, చాయాపురం, గుతి తా., అనంతపురం జిల్లా వారికి:

మీపై నై నెంబరున వేసిన అపీలు విచారణకు వచ్చునని నమునింపగలరు. మీరు స్వయంగా గానీ లేక ప్లీడరు ద్వారాగానీ హాజరు కాకున్నచో ఆ అపీలు పరోక్షంలో తీర్మానింప బడును.

(కోర్టువారి ఉత్తర్వులతో)

హైదరాబాద్ 13.9.75 | సి. శివులపతి చౌదరి, వాది తరపు న్యాయవాది.

కమాండర్ వర్క్స్ ఇంజనీర్స్

స్టేషన్ రోడ్, విశాఖపట్నం.

టెండరు నోటీసు

విశాఖపట్టణంలో 325 జూనియర్ నావికుల నివాసములకు మరియు ఒడ్డునవుండు నావికుల నివాసములకు తలుపులు/కిటికీలు సప్లై చేయుటకై టెండర్లు జారీచేయుటకు 20 సెప్టెంబరు, 1975వ తేది వరకు, యం. ఇ. ఎస్. జాబితాలోని, పి. డబ్ల్యు. డి. సి. సి. డబ్ల్యు. డి. మరియు రైల్వేలయొక్క తగిన తరగతి కంట్రాక్టర్లనుండి, కమాండర్ వర్క్స్ ఇంజనీరు, విశాఖపట్టణం—4 వారికి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ పని అంచనా విలువ రు. 1,50 లక్షలు. (రూపాయల ఒక లక్ష, యాభై వేలు మాత్రం), యం.ఇ. ఎస్. జాబితాలోలేని కంట్రాక్టరు ఇతరశాఖల జాబితాలయొక్క ఉత్తరముల నకళ్ళను ఆధారపరుచు పక్షమున రిజిస్ట్రేషన్ సరి ఫికేటు, ఆర్థిక వనరులు మరియు ఏవి అధికార్లకింద గత రెండు సంవత్సరములలో చేసిన పనుల వివరములు దాఖలు పరచ వలెను. యం. ఇ. ఎస్. లో సెక్యూరిటీ డిపాజిట్ లేని కంట్రాక్టర్లు టెండర్ తోబాటు రు. 7500లు ధరావతు సొమ్ము చెల్లింప వలసి యుండును.

హైదరాబాద్ లో అగ్నిప్రమాదం

మద్రాసు, సెప్టెంబరు 14 : నగర కార్పొరేషన్ కార్యాలయం — రిప్పన్ భవనంలో రికార్డులున్న క్రింది భాగంలో నేటి ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. గంట లోపల మంటలను ఆర్పారు.

నిల్వ చేసిన స్టోర్సులో కొంత కాలిపోయాయి. ఈ భవనం మూడంతస్తులది.

ఆయుర్వేదం-10

ఆయుర్వేద శాస్త్ర పునః పరిశోధన VI

గత అయిదు వారాలుగా ఆయుర్వేద శాస్త్రంలో జరిగిన, జరుగుతున్న, జరుగవలసిన పునఃపరిశీలనా కార్యక్రమాలను గురించి తెలియజేశారు.

ఈ వారంలో ఆయుర్వేద శాస్త్ర పునః పరిశోధనా కార్యక్రమాల వివరణ మొదలిస్తాను.

ఆయుర్వేద శాస్త్ర పునః పరిశోధన ఎలా జరగాలి?

గత వారాలలోని ప్రస్తుతం "రీసెర్చ్" అనే పేరుతో ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాలు "రంతు"ని గురించి వివరంగా వ్రాశాను. ఏదో ఒక మూలిక ప్రయోగమో లేక ఒక అనుపధాన్నో, బయటొద్దినుండి మీద వాడటం ఆ ఫలితాల ఆధారంగా అధిష్టాన వర్గాలవారి "ప్రాపు" సంపాదించటం, ప్రభుత్వం వారు కూడా పాశ్చాత్య దేశాల దృష్టిలో మన శాస్త్రం ఏదో విదంగా పడాలనే దృష్టితో (పోనీ సదుద్దేశంతో) వాటి ఫలితాలను ప్రచారం చేయటం జరుగుతున్నదని కూడా గత వారంతోనే తెలియజేశాను.

మన సనాతన ఆయుర్వేద శాస్త్రం తిరిగి తలయెత్తుకొని, గత స్థానాని పొందాలంటే కొన్ని మూలాధారాలను, నియమాలను పాటించవలసి ఉంటుంది.

ఈ శాస్త్రంలో జరుగగల (జరుగవలసిన) పునఃపరిశోధనా కార్యక్రమాలను మూడు ముఖ్య విభాగాలుగా అమలు జరుపవచ్చును.

మూల సిద్ధాంతాల పునః పరిశీలన

ఆత్రేయ, సుశ్రుత, చరక, వాగ్భట్ట, మొదలయిన ప్రాచీన ఆయుర్వేద శాస్త్రజ్ఞులచే కనుగొనబడి వ్రాయబడిన శాస్త్ర మూల సిద్ధాంతాలను, నాటికి సంబంధించిన విషయాలను పునఃపరిశోధన చేయాలను కొన్నవారు— ఆ మూల సూత్రాలు లేక సిద్ధాంతాలు ఏ సందర్భానుసారంగా నాడబడినవో అర్థం చేసుకొనటం చాలా ముఖ్యం. ఈ మూల సూత్రాలను కొన్ని మార్పులతో నిత్యావసరాల దృష్ట్యా (అంటే రోగనిర్ణయ మొదలయిన వాటినుసరించి) ఘన, పరిశీలన చేయటం కూడా చాలా అవసరమే!

ఈ మూల సిద్ధాంతాలు "దోష—ధాతు—మలములు"కు వర్తిస్తాయని గత వారంలోనే తెలియజేశానుగా!

దైనందిక చికిత్సా విధానాల పునః పరిశీలన

సామాన్య మానవుల అలవాటులలో వుండేటట్లుగా, అపుపధాలను, చికిత్సా విధానాలను రూపొందించటం ఈ శాస్త్ర పునః పరిశోధనా శిఖామణుల ప్రథమ కర్తవ్యం. ఇలా చేయటానికి, పాశ్చాత్య వైద్య విధానాలకు ఉన్నట్లుగానే ప్రతినిత్యం వచ్చే రోగులను పరీక్షించటానికి వైద్యశాలలలోను, చికిత్సా లేక పునఃపరిశోధనా కేంద్రాలలోను చేర్చుకొనబడిన వారిని పరీక్షించి తగిన వసతులనేర్పరచటానికి తగిన సాయుధ సిబ్బంది ఎంతో అవసరం.

గత వారంలో వివరించినట్లుగా దేశం మొత్తం మీద, ఆయుర్వేద "పోస్టుగ్రాడ్యుయేట్" సెంటర్లలో సహా, ఒకటైనా 500 దరిదాపులో పడకల (బెడ్‌ల) సంఖ్య గల చికిత్సా కేంద్రం ఒకటైనా లేదంటే ఈ శాస్త్రం ఎలా అభివృద్ధి చెందుతుంది పై విషయాల దృష్ట్యా మీరే ఆలోచించండి.

కనీసం దేశం మొత్తంమీద ఆయుర్వేద శాస్త్రాభివృద్ధికి ఒక్కగానొక్క కేంద్రమైనా (పైన వసతులతో) ఉండటం ఈ శాస్త్ర పురోభివృద్ధికి ఎంతైనా అవసరం. ఇలా కొన్ని కేంద్రాలు దేశ నలుమూలలా ఏర్పరచటం ద్వారా, సనాతన ఆయుర్వేద శాస్త్ర మూల సూత్రాలను (దోష—ధాతు—మలాదులను— తత్సంబంధ విషయాలను), చికిత్సా విధానాలను సామాన్య ప్రజలకు అందజేసి, తద్వారా వారి ఆమోదం పొందటం అంటూ జరిగితే ఈ శాస్త్ర పురోభివృద్ధికి ఇంకా కావలసిన సేమంటుంటి ? తమకు లాభదాయకంగా ఉందని ప్రజలు నమ్మినప్పుడు, దానంతట అదే ఈ శాస్త్రం బహుముఖంగా ప్రచారంలోకి వస్తుందంటే ఆశ్చర్యం లేదు.

ఔషధాల తయారీలలోను తత్సంబంధ విషయాలలోను పునః పరిశోధన

పునఃపరిశోధనా కార్యక్రమాలు అపుపధ తయారీలలోను, అపుపధాల ప్రమాణాలను కొలమానాలను, నిర్ణయించేవిగా ఉండాలని వేరే చెప్పవలసిన అవసరం లేదుగా! ఎందుకంటే సామాన్య ప్రజలకు, సుఖంగాను, అంగీకరించదగే విధంగాను ఉండేటట్లు చేయటం ఆయుర్వేద వైద్య శిఖామణుల ముఖ్య కర్తవ్యం కదా!

రోగులకు అపుపధాలను ఇచ్చే విషయంలో ప్రాచీన పుస్తకాలలో వ్రాసిన విధానాలను మూలంగా ఉంచుకొని, దానిని లేక వాటిని కాలానుసారంగా మార్చువేయటం విషయంలో కూడా., అలా మార్పులు చేయదలిచిన వారు, ప్రాచీన కాలంలో వ్రాసిన వారు ఏ దృష్టితో వ్రాశారో లేక ఏ విధమయిన మనసులో ఉంచుకొని వ్రాశారో ఆలోచించి, పునః పరిశోధనకు పూనుకోవటం సమంజసమని "శుద్ధ" ఆయుర్వేద శాస్త్రజ్ఞుల అభిప్రాయం.

ఇలా పైన చెప్పిన మూడు ముఖ్య విభాగాలలో పునఃపరిశోధన చాలా అవసరం. ఇలాగాకుండా ప్రస్తుతం జరుగుతున్నవిధంగానే ఉంటూ వస్తే శాస్త్ర పురోభివృద్ధి కాదుగదా, శాస్త్రం క్రమక్రమంగా అధోస్థితికి దిగజారే అవకాశం ఉంది.

మందుల తయారీల విషయంలో కూడా చవకబారుతనం మాత్రమే దృష్టితో ఉంచుకోవటం అంత మంచిది కాదని అభిప్రాయం.

ఏదైనా కొత్త అపుపధం సాధారణ రోగాలకు ఉపయోగపడేదని నిర్ధారణ అయితే అది కొంచెం ధర ఎక్కువైనా వెనుకాడకుండా ప్రభుత్వం వారు, తదితర అధికారులు, నాటిని వాడకంలోకి తేవాలని ఆధునిక మందులకన్నా "ప్రియంగా" (ధరఎక్కువగా) వున్నాయని (తోసివుచ్చకూడదని నా మనవి!

చేను ఇంతవరకు వ్రాసిన విషయాలు భావాలు నే వ్యక్తిని ఉద్దేశించి వ్రాసినవి కావని, శాస్త్ర పురోభివృద్ధికై ఏదో కొంతైనా రోదసదామనే అభిలాషే ముఖ్య కారణమని చెప్పవలసిన కర్తవ్యం నాదే!

ఈ ఆయుర్వేద శాస్త్ర సంబంధ వ్యాసాలలో, నాకు అడుగడుగునా సలహాలిస్తూ వచ్చిన గురుతుల్యులు, ప్రఖ్యాత ఆయుర్వేద వైద్య శిఖామణులైన వైద్యశ్రీ తూములూరి శేష గిరిరావు, సంకలనంలో తోడ్పడిన సంఖ్యా శాస్త్ర నిపుణుడు శ్రీ తుపికుల కోటీశ్వర రావులకి సత్రికా ముఖంగా కృతజ్ఞత అర్పించుకొంటున్నాను. ఫీరిద్దరి సహాయ సహకారంతోనే ఈ వ్యాసపరంపరలు గత 10 నాలాలుగా (వాయుగలిగినంతో) వారి వోపికకు ఒక నిదర్శనం మాత్రమే.

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు.

స్టాంపుడ్యూటీ-రిజిస్ట్రేషన్

ఆర్యా, ఈ నెల 16వ తేదీ నుండి రిజిస్టరు చెయు దస్తావేజులు అమ్మకం ధర ఆధారంగా పూర్తి మొత్తానికి పెట్టవలసి ఉన్నది. స్టాంపు డ్యూటీ తక్కువ పెడుతున్నారన్న భావనతో యీ చట్టం సవరించటం జరిగింది. ఈ చరణంలో యీ సవరణవల్ల అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. మార్కెటు ధరకంటె అమ్మకందారు, కొనుగోలుదారు నిర్ణయం చేసుకున్న ధర కంటె రిజిస్ట్రేషను డిపార్టుమెంటు నిర్ణయించే ధర మూడురెట్లు అధికంగా ఉన్నది. వాస్తవానికి భిన్నంగా ఉన్నది. కాబట్టి మార్కెట్టు ధర నిర్ణయం సరిగా అంచనా వేయటం అవసరం. లేకుంటే అగ్రిమెంటులు పున్న అనేక దరఖాస్తులు అమలు పరచటం సాధ్యంకాదు.

వి. ప్రసాద్‌బాబు, కృష్ణలంక, విజయవాడ.

56 గంటల మూసివేత

